పెన్ పవర్
తెలంగాణ రౌండప్
గురువారం 25 జూలై 2024 పేజీలు 8

# మూసీని ఏటీఎం చేసే ప్రయత్నం



- ఏపీకి స్పెషల్ స్టేటస్ ఇస్తే తెలంగాణ ఎడారిగా మారేది
- రాహుల్ గాంధీకి బానిసలుగా కాంగ్రెస్ నేతలు
- మమ్మల్ని సభలో మాట్లాడనిస్తలేరు
- బీజేపీఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి

-2 లో

# మంత్రిపదవి కోసం పైరవీలు చేయను



- అయ్యేదుంటే సీఎం కావచ్చు
- ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ మంత్రి జైలుకే..
- కేసీఆర్ ఒక్కో ఎమ్మెల్యేకు 20,30 కోట్లచ్చి కొన్నడు
- మేం అలా కొనుగోలు చేయలేం
- మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చిట్ చాట్

-2 లో

## ప్రజలు శిక్షించినా బీఆర్ఎస్ నేతలు మారడం లేదు

- దేవుడు మంచి బుద్ధి ప్రసాదించాలని మాత్రమే ప్రార్థించగలమని వ్యాఖ్య
- కేంద్రం తెలంగాణపై వివక్ష చూపిందని ఆగ్రహం
- తండాలలో అభివృద్ధి జరిగితేనే అసలైన అభివృద్ధి అని వ్యాఖ్య



**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రజలు శిక్షించినా బీఆర్ఎస్ నేతలు మారడం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో సీఎం గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. దేవుడు మీకు మంచి బుద్ధి ప్రసాదించు గాక అని మాత్రమే ప్రార్థించగలమన్నారు. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిందని, ఇందుకు కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

-2 లో

# ఆర్టీసీపై మాటల యుద్ధం

## హరీశ్ రావును తప్పించేందుకే యూనియన్ల రద్దు.. సీఎం రేవంత్ రెడ్డి

- హరీశ్ రావు X మంత్రి పొన్నం
- బీఆర్ఎస్ కు చర్చించే అర్హత లేదన్న కూనంనేని

**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్: ఆర్టీసీపై చర్చ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య మాటల యుద్ధం సాగింది. గత ప్రభుత్వం ఆర్టీసీని చంపాలని చూసిందని పొన్నం ఆరోపించారు. ఆర్టీసీ యూనియన్లను గత ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తు చేశారు. రూ. 280 కోట్ల బకాయిలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీకి చెల్లించిందని తెలిపారు. హరీశ్ రావు వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నాయన్నారు. ఆర్టీసీ గౌరవాధ్యక్షులుగా ఉన్నారని గుర్తు చేశారు. రిటైర్డ్ ఆఫీసరైన వాళ్ల బంధువును ఎండీగా పెట్టుకుని ఆర్టీసీని ఆగం చేశారని ఆరోపించారు. సమ్మె సమయంలో ఆర్టీసీ ఉండదని బెదిరించారని కార్మికులను బెదిరించారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక మూడు వేల ఉద్యోగాల భర్తీకి నిర్ణయం తీసుకొని నోటిఫికేషన్ ఇచ్చామన్నారు.

-2 లో





## రేవంత్ రెడ్డి సీనియర్ నాయకుడు... కేటీఆర్ అలా మాట్లాడకూడదు

- బీజేపీకి కోపం వస్తుందనే కేటీఆర్ అసలు విషయాన్ని వదిలేసి మాట్లాడుతున్నారని విమర్శ
- బీఆర్ఎస్‌కు పార్టీ ప్రయోజనాలు తప్ప తెలంగాణ పట్టదని విమర్శ
- మూసీ ప్రాజెక్టుపై విపక్షాలు అనవసర విమర్శలు చేస్తున్నాయని మండిపాటు

-2 లో



# రేవంత్ రెడ్డి సీనియర్ నాయకుడు... కేటీఆర్ అలా మాట్లాడకూడదు

**హైదరాబాద్ పెన్ పవర్:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సీనియర్ నాయకుడని... ఆయనకూ సభా వ్యవహారాలు తెలుసునని, సభా నాయకుడిని పట్టుకుని అనుభవం లేదని కేటీఆర్ అనడం సరికాదని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క హితవు పలికారు. బీజేపీకి కోపం వస్తుందనే కేటీఆర్ అసలు విషయాన్ని వదిలేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ అసెంబ్లీలో ఈరోజు చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ... బీఆర్ఎస్‌కు పార్టీ ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవా? అని నిలదీశారు. కేంద్ర బడ్జెట్‌లో మూసీకి, మెట్రోకు నిధులు ఇవ్వలేదని ఆరోపించారు. తాము అడుగుతున్నవి హక్కుగా తమకు రావాల్సినవే అన్నారు. తాము బీజేపీతో జతకట్టామని బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం విడ్డూరమన్నారు. ఏడు మండలాల గురించి అసలు మీరేం చేశారని ప్రశ్నంచారు. ఏడు మండలాల విషయం లేకుండానే ఏపీ పునర్విభజన బిల్లు పాస్ అయిందని గుర్తు చేశారు. కానీ ఆ తర్వాత ఏపీలో కలిపారన్నారు.

వివిధ అంశాలపై ఢిల్లీలో యుద్ధం అన్నారని... మరి చేశారా? అని ప్రశ్నించారు. కనీసం మాటైనా అడిగారా? అన్నది చెప్పాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఖమ్మంకు కనీసం నీళ్ళు కూడా ఇవ్వని వారు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ తమ రాజకీయ ప్రయోజనాలను పక్కన పెట్టి ప్రభుత్వంతో కలిసి రావాలని కోరారు. అప్పుడు కేంద్రం నుంచి నిధులు ఎందుకు రావో చూద్దామన్నారు. మూసీ ప్రాజెక్టుపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ఈ ప్రాజెక్టు కోసం డీపీఆర్ ఇచ్చామన్నారు. ఐటీఐఆర్‌ను బీజేపీ, బీఆర్ఎస్ గాలికి వదిలేశాయన్నారు.

**బీజేపీకి హరీశ్ రావు చిట్టీలు అందిస్తున్నారు**

హరీశ్ రావు బీజేపీ సభ్యులకు చిట్టీలు అందిస్తున్నారని మల్లు భట్టివిక్రమార్క ఆరోపించారు. బీఆర్ఎస్ హరీశ రావు... బీజేపీ హరీశ్ బాబు ద్వారా బీజేపీ ఫ్లోర్ లీడర్‌కు నకలు చిట్టీలు అందిస్తున్నారని ఎద్దేవా చేశారు.

## ప్రజలు శిక్షించినా బీఆర్ఎస్ నేతలు మారడం లేదు

- **మొదటి పేజి తరువాయి**

పంచాయతీలుగా మారిన తండాలకు రోడ్డు మార్గం లేదన్నారు. అన్ని తండాలకు మండల కేంద్రం నుంచి బీటీ రోడ్లు వేస్తామని తెలిపారు. తండాలకు విద్యుత్ సౌకర్యం కూడా కల్పిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల ఇళ్లకు తాగు నీరు ఇవ్వలేదని ఆరోపించారు. తండాలకు 100 శాతం రోడ్లు వేయాలని నిర్ణయించామన్నారు. తండాలు, గూడాల్లో అభివృద్ధి జరిగితేనే అసలైన అభివృద్ధి అన్నారు. ప్రజలు శిక్షించినా బీఆర్ఎస్ నేతలు మారలేదని విమర్శించారు. కాగా, అంతకుముందు నిరుద్యోగుల సమస్యలపై ఉభయ సభల్లో వాయిదా తీర్మానం కోరుతూ బీఆర్ఎస్ నోటీసు ఇచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటనతోపాటు ఇతర న్యాయ పరమైన డిమాండ్ల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరి, నిరుద్యోగుల ఆందోళనలపై ప్రభుత్వ అణచివేత వైఖరిపై చర్చ చేపట్టాలని కోరుతూ వాయిదా తీర్మానం ఇచ్చింది. స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు కేటీఆర్ ఈ నోటీసు ఇచ్చారు.

## మంత్రిపదవి కోసం పైరవీలు చేయను

**హైదరాబాద్ పెన్ పవర్:** తాను మంత్రి పదవికోసం పైరవీలు చేయనని, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ లాబీలో మాజీ మంత్రులు ప్రశాంత్ రెడ్డి, మల్లారెడ్డి, గంగులం కమలకర్, ఎమ్మెల్యే పల్లరాజేశ్వర్ రెడ్డితో సంభాషించారు. ఈ సందర్బంగా అసలు గేమ్ ఇప్పుడు స్టార్టయ్యిందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మాజీ మంత్రి జైలుకుపోయే వారిలో మొదటి వ్యక్తి అవుతాడని అభిప్రాయపడ్డారు. తాము కేసీఆర్ లాగా ఒక్కో ఎమ్మెల్యేకు 20, 20 కోట్లుచ్చి కొనలేమని చెప్పారు. కేసీఆర్ మునుగోడు ఉప ఎన్నికలో తనను ఓడించేందుకు 300 కోట్లు ఖర్చు చేసి కర్ణుడిని ఓడించినట్టు తనను చేశారని చెప్పారు. మునుగోడు

ఉప ఎన్నిక ఎఫెక్ట్ బీఆర్ఎస్ పై పడిందని, అందుకే కేసీఆర్ అధికారం కోల్పోయాడని చెప్పారు. తాను మంత్రి పదవి కోసం పైరవీలు చేయనని, అయ్యేదుంటే సీఎమ్మే కావచ్చని అన్నారు.

## ఆర్టీసీపై మాటల యుద్ధం

- **మొదటి పేజి తరువాయి**

అప్పుడు ఫైనాన్స్ మంత్రిగా ఉన్న హరీశ్ రావు బడ్జెట్ లో రూ. 1500 కోట్లు కేటాయించి 400 కోట్లు కూడా ఇవ్వలేదన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, జాగాలను లీజులకు తీసుకు బకాయిలు కూడా కట్టేదని విమర్శించారు. దీనిపై సీపీఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు స్పందిస్తూ.. ఆర్టీసీ యూనియన్లపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ కు లేదన్నారు. ఆర్టీసీలో తమ పార్టీ అనుబంధం సంఘం గుర్తింపు యూనియన్ గా ఉందన్నారు. ఖమ్మంలో ఓ డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్నారని, ఎంతో మంచి చనిపోయారని గుర్తు చేశారు. యూనియన్లను రద్దు చేసిన వారికి మాట్లాడే అర్హత లేదని అన్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే లు పోడియం దగ్గర బైఠాయించి నిరసనకు దిగారు. ఇదే ప్రశ్నపై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. ఆర్టీసీ యూనియన్ కు గౌరవాధ్యక్షుడిగా ఉన్న హరీశ్ రావును తప్పించేందుకే అప్పటి సీఎం కేసీఆర్ ఆర్టీసీ సంఘాల రద్దు నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు.

## మూసీని ఏటీఎం చేసే ప్రయత్నం

**హైదరాబాద్ పెన్ పవర్:** కాళేశ్వరం లాగే మూసీ రివర్?ఫ్రంట్?ను ఏటీఎంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తే తెలంగాణ ఎడారిగా మారేదని అన్నారు. కేంద్రానికి రాష్ట్రం పైన వివక్ష లేదని చెప్పుకొచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మేం భారతమాత, దేశ ప్రజలకు మాత్రమే బానిసలం" అని చెప్పారు. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీకి బానిసలుగా మారి తమ కుర్చీని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్?అయ్యారు. ఏపీకి పది వేల కోట్లు ఇచ్చారని పదే పదే చెప్పడం సరికాదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు కలిసి సభలో తమను మాట్లాడనివ్వడం లేదని మండిపడ్డారు.

## గుప్త నిధుల వేటలో టూరిజం అధికారి

### సాగర్ పైలాన్ కాలనీలో తవ్వకాలు

### పోలీసుల అదుపులో నిందితులు



**హైదరాబాద్ పెన్ పవర్:**హాలియా: గుప్త నిధుల తవ్వకాల్లో ఓ టూరిజం అధికారి పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది. కొందరు దుండగులు నాగార్జున సాగర్ పైలాన్ కాలనీలో గుప్త నిధుల కోసం ఓ ఇంట్లో ఆదివారం నుంచి తవ్వకాలు జరుపుతున్నారు. ఇంటి యజమాని హైదరాబాద్ నుంచి ముగ్గురు మంత్రగాళ్లను తీసుకొచ్చి ఈ పనులు చేయిస్తున్నారు. అయితే ఇంటి నుంచి శబ్దాలు వస్తుండడంతో స్థానికులు అనుమానించి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకుని ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే పోలీసుల అదుపులో టూరిజం శాఖ అధికారి హరినాయక్, హరినాయక్, ఓ ఉన్నత స్థాయి అధికారి ఉన్నటు సమాచారం. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కేంద్రానికి తెలంగాణ రూపాయి చెల్లిస్తే 45 పైసలు కూడా తిరిగి ఇవ్వడం లేదు... తొలి నిరసన ఇదే: రేవంత్ రెడ్డి

దక్షిణాదికి చెందిన ఐదు రాష్ట్రాల నుంచి 22 లక్షల కోట్లు కేంద్రానికి వెళ్లాయన్న సీఎం

యూపీకి దక్షిణాది రాష్ట్రాల కంటే ఎక్కువగా కేంద్రం ఇచ్చిందన్న రేవంత్ రెడ్డి

ఫెడరల్ స్ఫూర్తితోనే తాను మోదీని కలిశానన్న ముఖ్యమంత్రి

ఎవరికీ తలొంచడం కాదని వ్యాఖ్య



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ పన్నుల రూపంలో కేంద్రానికి ఒక రూపాయి చెల్లిస్తే మనకు కనీసం 45 పైసలు కూడా తిరిగి రావడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణకు కేంద్ర బడ్జెట్‌లో జరిగిన వివక్షను నిరసిస్తూ ఈ నెల 27న నీతి అయోగ్ సమావేశానికి హాజరు కావడం లేదన్నారు. కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ అభివృద్ధి జరగాలని విభజన చట్టంలో స్పష్టంగా ఉందన్నారు. తెలంగాణకు అన్యాయం జరగకుండా చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారన్నారు.ఈ పదేళ్ల కాలంలో కేంద్రానికి దక్షిణాదికి చెందిన ఐదు రాష్ట్రాల నుంచి రూ.22 లక్షల కోట్లకు పైగా వెళితే కేవలం రూ.6 లక్షల కోట్లకు పైగా మాత్రమే ఇచ్చారని మండిపడ్డారు. అదే ఉత్తర ప్రదేశ్ కేవలం రూ.3.41 లక్షల కోట్లు చెల్లిస్తే దక్షిణాదికి చెందిన ఐదు రాష్ట్రాల కంటే ఎక్కువగా ఆ రాష్ట్రానికి ఇచ్చిందని విమర్శించారు. బీహార్ నుంచి ఒక రూపాయి వెళితే రూ.7 తిరిగి ఇస్తోందన్నారు. మోదీ ఏమైనా గుజరాత్‌లోని తన ఎస్టేట్‌లు అమ్మి ఇస్తున్నాడా? అని సీఎం ధ్వజమెత్తారు.

**ఫెడరల్ స్ఫూర్తితో మోదీని కలిశా... తలొంచడం కాదు**

ఫెడరల్ స్ఫూర్తితో ప్రధాని మోదీని పలుమార్లు కలిసి నిధులు కోరానన్నారు. పెద్దన్న అని పిలిచి... ఆ పాత్ర పోషించండని తాను మోదీని కోరానన్నారు. పెద్దన్న అని పిలిస్తే మోదీ తనకు ఇచ్చేదేమీ లేదన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసమే తాను ఒక మెట్టు దిగి ప్రధాని మోదీతో సఖ్యతగా ఉన్నానన్నారు. తనకు తెలంగాణ ప్రజలు, కాంగ్రెస్ అవకాశం ఇస్తే సీఎం అయ్యానన్నారు. కానీ పెద్దన్న అన్నంత మాత్రాన తనకు వచ్చిందేమీ లేదన్నారు.

తెలంగాణ కోసం మాత్రమే కేంద్రంతో బాగుండే ప్రయత్నం చేశామన్నారు. తమది ప్రజాస్వామ్య స్ఫూర్తితో పని చేసే ఆలోచన తప్ప... ఎవరి ముందో తలవంచడం కాదన్నారు. తెలంగాణపై కేంద్రానిది వివక్ష కాదని... కక్ష అన్నారు. తెలంగాణ కోసం తామెన్నో త్యాగాలు చేశామని కొంతమంది చెబుతున్నారని, కానీ ఏ పదవి లేని రోజున వారికి సోనియాగాంధీ కేంద్రమంత్రి పదవి ఇచ్చారన్నారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసమే తాము ఈరోజు చర్చను తీసుకున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వానికి విస్పష్టంగా నిరసన తెలపాలని నిర్ణయించుకున్నామన్నారు. బడ్జెట్‌లో మనకు జరిగిన అన్యాయంపై తొలి నిరసనగా ఈ నెల 27న జరగనున్న నీతి అయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నామన్నారు. సీఎంగా నీతి అయోగ్ సమావేశానికి వెళ్లడం లేదన్నారు. మన బహిష్కరణకు సభ మొత్తం ఆమోదం తెలపాలని కోరుతున్నానన్నారు. బడ్జెట్‌లో మన హక్కులకు భంగం కలిగాయని, వివిధ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వలేదని, ప్రాజెక్టులకు నిధులు రాలేదన్నారు. అందుకే మనం ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిరసన తెలుపుతున్నామన్నారు.

# కేంద్రానికి మీరు మద్దతిచ్చారన్న రేవంత్ రెడ్డి... ఆ సమయంలో కచ్చితంగా ఇచ్చామన్న కేటీఆర్!

- మోదీ తెచ్చిన ప్రతి బిల్లుకూ మద్దతు పలికారన్న రేవంత్ రెడ్డి
- దళిత రాష్ట్రపతి, తెలుగు ఉపరాష్ట్రపతికి మద్దతిచ్చామని కేటీఆర్ కౌంటర్
- రేవంత్ రెడ్డి పరాన్నజీవి అని చురక



**హైదరాబాద్ పెన్ పవర్:**కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ అసెంబ్లీలో చర్చ సందర్భంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మోదీ ప్రభుత్వం పెట్టిన ప్రతి బిల్లుకు మద్దతు పలికారని సీఎం విమర్శిస్తే... అవసరమైన వాటికి కచ్చితంగా మద్దతిచ్చామని... కానీ రైతు చట్టాల వంటి వాటికి మాత్రం దూరం జరిగామని కేటీఆర్ తెలిపారు.

అదానీలతో కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మక్కయిందని కేటీఆర్ ఆరోపించారు. అదానీ, అంబానీలతో కుమ్మక్కు కావాల్సిన అవసరం తమకు లేదని సీఎం అన్నారు. అసలు కేసీఆరే కేంద్రం తెచ్చిన ఎన్నో చట్టాలకు మద్దతు తెలిపారని ఆరోపించారు. నోట్ల రద్దు, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలు... ఇలా ఎన్నింటికో మద్దతు తెలిపారన్నారు. నోట్ల రద్దు గొప్ప నిర్ణయమని కేసీఆర్ అన్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నాయకులు గాలి మాటలు మాట్లాడవద్దని సూచించారు. బీఆర్ఎస్ రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. మీరు చేసిన అప్పుకు వడ్డీలు కట్టలేని పరిస్థితి ఉందని కేటీఆర్‌ను ఉద్దేశించి సీఎం అన్నారు. ప్రజలు అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఓడించినా బీఆర్ఎస్‌లో అహం తగ్గలేదన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకుంటే మంచిదని సూచించారు. తాము కేంద్రానికి భయపడుతున్నట్లుగా కేటీఆర్ చెబుతున్నారని... కానీ ఇదివరకు మోదీకి కేసీఆరే ఊడిగం చేశారన్నారు.

జీఎస్టీ తెచ్చినప్పుడు బీఆర్ఎస్ కేంద్రానికి మద్దతు పలికిందన్నారు. పైగా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి జీఎస్టీ బిల్లుకు మద్దతు తెలిపారని విమర్శించారు. బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు ప్రత్యేక విమానంలో వెళ్లి ఆర్టీఐ సవరణకు ఓటు వేశారన్నారు.

**యస్... కచ్చితంగా అందుకే ఓటేశాం: కేటీఆర్**

కేంద్రం తీసుకువచ్చిన ప్రతి బిల్లుకు తాము మద్దతు పలికినట్లుగా సీఎం చెబుతున్నారని కానీ అందులో వాస్తవం లేదన్నారు. దళితుడైన రామ్ నాథ్ కోవింద్ రాష్ట్రపతి అవుతుంటే, తెలుగువాడైన వెంకయ్యానాయుడు ఉపరాష్ట్రపతి అవుతుంటే తాము కచ్చితంగా మద్దతు పలికామన్నారు. అవును... కేంద్రానికి ఈ విషయాల్లో కచ్చితంగా మద్దతిచ్చామన్నారు. కానీ రైతు చట్టాలకు తాము మద్దతివ్వలేదని స్పష్టం చేశారు.

అయినా రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీజేపీకి మద్దతిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ మీద ముఖ్యమంత్రి ఇష్టారీతిన మాట్లాడుతున్నారన్నారు. తాము గెలవలేదని రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని... తమ పార్టీని బీజేపీలో విలీనం చేస్తామని అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ రేవంత్ రెడ్డిలా తాము పరాన్నజీవులం కాదని... ఉద్యమం సమయంలో పదవులకు రాజీనామా చేశామన్నారు. బీజేపీతో చీకటి ఒప్పందం ఉన్నదే రేవంత్ రెడ్డికి అన్నారు.

**సింగరేణిపై చర్చకు సిద్ధం: భట్టివిక్రమార్క**

సింగరేణి అంశంపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. కేటీఆర్ వివిధ అంశాలపై సభతో పాటు రాష్ట్రాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. హైదరాబాద్ పవర్ సర్కిల్‌ను ప్రైవేటు వాళ్లకు ఇస్తున్నట్లు ఎక్కడా చెప్పలేదన్నారు. ఎవరో పత్రికలో రాసిన దానిని పట్టుకొని సభలో మాట్లాడితే ఎలా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వాళ్లలా ఏది పడితే అది చేసేవాళ్లం కాదన్నారు.

# అయ్య పేరు చెప్పుకొని రాలేదన్న రేవంత్ రెడ్డి... రాహుల్ గాంధీని అంటున్నారా? అని కేటీఆర్ చురక

**కేసీఆర్ సభకు ఎందుకు రాలేదని ప్రశ్నించిన రేవంత్ రెడ్డి**


**మోదీ చూస్తే ఏమైనా అవుతుందేమోనని భయపడ్డారేమోనని ఎద్దేవా**

**పేమెంట్ కోటాలో పదవిని కొట్టేశారని మేమూ అనగలమన్న కేటీఆర్**

**బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్న చర్చను సమర్థిస్తున్నామని స్పష్టీకరణ**

**బడ్జెట్‌లో 8o8=0 అయిందన్న కేటీఆర్**





**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్రబడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందంటూ అసెంబ్లీలో ఈరోజు చర్చ జరిగింది. ఈ చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కేటీఆర్ మధ్య మాటల యుద్ధం సాగింది. కీలకమైన చర్చ జరుగుతుంటే కేసీఆర్ సభకు ఎందుకు రాలేదని సీఎం ప్రశ్నించారు. కేంద్రాన్ని నిలదీయాల్సిన సమయంలో సభకు రాలేదని విమర్శించారు. మోదీ చూస్తే ఏమైనా అవుతుందేమోనని భయపడుతున్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు.కేసీఆర్ కుటుంబం సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై బీఆర్ఎస్ తమ నిర్ణయం చెప్పాలన్నారు. మొన్న ఢిల్లీకి వెళ్లి చీకట్లో మాట్లాడుకొని వచ్చిందే మీ అభిప్రాయమా? అని చురక అంటించారు. చీకటి ఒప్పందాలతో తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. తాము అయ్యలు, తాతల పేర్లు చెప్పుకొని పైకి రాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. స్వశక్తితో ఈ స్థాయికి ఎదిగామన్నారు.

**రాహుల్ గాంధీని అంటున్నారా?: కేటీఆర్ చురక**

తమకు ఈ చర్చకు సంబంధించి తీర్మానం కాపీ అందలేదని కేటీఆర్ అన్నారు. చర్చకు కేసీఆర్ అవసరం లేదని, తామే చాలన్నారు. సీఎంకు ఓపిక, సహనం ఉండాలని సూచించారు. అయ్యలు, తాతలు అంటూ ముఖ్యమంత్రి అంటున్నారని, అనాలనుకుంటే పేమెంట్ కోటాలో పదవి కొట్టేశారని తాము కూడా అనవచ్చునని చురక అంటించారు. అయ్యల పేర్లు, తాతల పేర్లు చెప్పుకొని వచ్చారని ముఖ్యమంత్రి అంటున్నారని... ఆయన రాహుల్ గాంధీని ఉద్దేశించి అన్నారా? అని కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా స్పీకర్ ను ఉద్దేశించి.. మీరు మాకు మాత్రమే చెబుతున్నారని... కానీ అధికార పార్టీని వారించడం లేదని అన్నారు.

**చర్చను సమర్థిస్తున్నాం**

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్న చర్చను తాము పూర్తిగా సమర్థిస్తున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో మనకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ అనే పదం కూడా రాలేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని... అందుకు అక్కడ బీఆర్ఎస్ లేకపోవడమేనని కేటీఆర్ అన్నారు.

**8+8=0 అంటూ వ్యంగ్యం!**

సాధారణంగా 8+8=16 అవుతుందని, కానీ ఇక్కడ మనకు జరిగింది మాత్రం గుండు సున్నా అని చురక అంటించారు. గత లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 8, బీజేపీ 8 సీట్లలో గెలిచిన నేపథ్యంలో కేటీఆర్ పైవిధంగా మాట్లాడారు. నిన్నటి బడ్జెట్ చూశాక తెలంగాణలోని ప్రతి బిడ్డకు మనకు జరిగిన అన్యాయం తెలిసిందన్నారు. గతంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఇప్పుడు సమాధానం చెప్పాలని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ కేంద్రంతో సఖ్యతగా లేనందువల్లే మనకు నిధులు రాలేదని గతంలో ముఖ్యమంత్రి అన్నారని గుర్తు చేశారు. ఇప్పుడు దానికి సమాధానం చెప్పాలని నిలదీశారు.

ఢిల్లీ తత్వం ఇన్నాళ్లకు బోధపడిందన్నారు. తెలంగాణ హక్కులు ఎవరు కాలరాసినా మెడలు వంచుతామన్నారు. విభజన సమయంలో తెలంగాణ హక్కుల కోసం పోరాడామని... మోదీ ప్రభుత్వంపై పోరాడామని... ఇప్పుడూ పోరాడుతామన్నారు. సభా నాయకుడు ఇష్టారీతిన విమర్శలు చేయడం సరికాదన్నారు.

# విభజన చట్టం ప్రకారం తెలంగాణకు నిధులు ఇవ్వాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**విభజన చట్టం ప్రకారం తెలంగాణకు నిధులు ఇవ్వాలని కేంద్రంపై వత్తిడి తేవాల్సిన అవసరం ఉందన్నారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. నిన్న కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగింది. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చి తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం కేంద్రం వివక్షకు నిదర్శనమన్నారు వివేక్ వెంకటస్వామి.



చిన్న రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ ప్రజలుగా మనం కేంద్రానికి దాదాపు లక్ష కోట్లు ట్యాక్స్ కడుతున్నామన్నారు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. అయితే కేంద్రం నుంచి తెలంగాణ నిధులు కేటాయింపులో అన్యాయం జరుగుతోంది. రాష్ట్రానికి 100 రూపాయలు కేంద్రానికి ఇస్తే అందులో 27 రూపాయలు మాత్రమే రాష్ట్రానికి అందుతున్నాయి. యూపీ లాంటి బీజేపీ పాలిత రాష్ట్రో లక్ష కోట్లు కేంద్రానికి ఇస్తే.. కేంద్రం ఆ రాష్ట్రాలకు రెట్టింపు నిధులు అంటే రెండు లక్షల కోట్లు నిధులు విడుదల చేస్తోందన్నారు. నిధులు కేటాయింపు విషయంలో కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందన్నారు. బీఆర్ ఎస్ నేతలు తెలంగాణకు నిధులు తేవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అంటున్నారు. .గత పదేళ్లలో కూడా కేంద్రం తెలంగాణకు నిధులు కేటాయించలేదు.. అప్పుడేం చేశారని ప్రశ్నించారు. అందరం కలిసి కేంద్రం నుంచి నిధులు రాబట్టాల్సిన అవసరం ఉందన్నారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.

# కేంద్రానిది తెలంగాణపై వివక్ష కాదు.. కక్ష.. సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**కేంద్ర బడ్జెట్ పై అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రబుయిత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు నిధులు కేటాయిస్తూ కేంద్రం రీబడ్జెట్ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ఢిల్లీలో దీక్ష చేస్తామని అన్నారు. తెలంగాణకు ఏమివ్వాలో విభజన చట్టంలో ఉందని, ఇది వివక్ష కాదు, ఖచ్చితంగా కక్షే అని అన్నారు. కేంద్రం తెలంగాణకు చాలా ఇచ్చిందని బీజేపీ వాలు అంటున్నారని, మోడీ ఎమన్నా తన గుజరాత్ ఎస్టేట్లు అమ్మి ఇచ్చారా అని మండిపడ్డారు.రాష్ట్రానికి హక్కుగా ఇవ్వాల్సింది కేంద్రమే ఇస్తుందని, పన్నుల రూపంలో తెలంగాణ రూపాయి ఇస్తే, కేంద్రం 45పైసలు కూడా ఇవ్వట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్ రూపాయి పన్ను చెల్లిస్తే, కేంద్రం 7రూపాయలు ఇస్తోందని అన్నారు. కాంగ్రెస్ అన్ని రాష్ట్రాలకు, అన్ని రంగాలకు సముచిత స్థానం కల్పించిందని అన్నారు. నెహ్రూ నుంచి మన్మోహన్ వరకు అన్ని రాష్ట్రాలను సమానంగా చూసారని అన్నారు. కాంగ్రెస్ దేశాభివృద్ధికి కృషి చేసి ప్రపంచంతో పోటీ పడే స్థాయికి తెచ్చిందని అన్నారు. పదేళ్లుగా విభజన చట్టంలోని హామీలను పక్కనపెట్టి రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి.కాగా, తెలంగాణకు నిధులు కేటాయిస్తూ కేంద్రం రీబడ్జెట్ ప్రవేశపెట్టాలంటూ సీఎం ప్రవేశపెట్టిన తీర్మానానికి సభ ఆమోదం తెలిపింది.



# బయటికి పంపించేస్తానన్న సీజేఐ.. తానే వెళ్లిపోతానన్న సీనియర్ న్యాయవాది!

- నీట్ రద్దుపై విచారణ సందర్భంగా సీజేఐ, సీనియర్ లాయర్ మధ్య వాగ్వాదం
- వాదనలు కొనసాగుతుండగా మధ్యలో జోక్యం చేసుకునే ప్రయత్నం చేసిన మాథ్యూస్
- పదేపదే అడ్డు తగలవద్దు... ఇలా చేస్తే పంపించేస్తానని సీజేఐ ఆగ్రహం
- కోర్టు నుంచి తానే వెళ్లిపోతానంటూ సీనియర్ అడ్వకేట్ మాథ్యూస్ వ్యాఖ్య



**హైదరాబాద్ పెన్ పవర్:**నీట్ పరీక్ష రద్దును కోరుతూ దాఖలైన పిటిషన్లపై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. విచారణ సందర్భంగా ఓ సమయంలో ఓ సీనియర్ న్యాయవాదిపై సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా చేస్తే కోర్టు నుంచి పంపించేస్తానని హెచ్చరించారు. వాదనలకు అవకాశం కల్పిస్తామని చెప్పినప్పటికీ... తన వాదనలు వినాలని పిటిషనర్ తరపు న్యాయవాది మాథ్యూస్ జె నెడుంపర పదేపదే కోరడంతో సీజేఐ డీవై చంద్రచూడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదట పిటిషనర్ల తరపున మరో సీనియర్ న్యాయవాది నరేందర్ హుడా వాదనలు కొనసాగిస్తున్నారు. ఈ సమయంలో మాథ్యూస్ కల్పించుకొని... తనకు అవకాశం ఇవ్వాలని పదేపదే కోరారు. 'దయచేసి మీరు కూర్చోండి. ఇలా అడ్డు తగిలితే కోర్టు నుంచి పంపించివేయవలసి ఉంటుందని హెచ్చరిస్తున్నాను' అని సీజేఐ అన్నారు. అయితే గౌరవనీయులైన కోర్టు వారు తనను గౌరవించకుంటే తాను కోర్టు నుంచి వెళ్లిపోతానని... తన వాదనలు వినడం లేదని మాథ్యూస్ పలుమార్లు ఆరోపించారు. దీంతో సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను కోర్టు ఇంఛార్జినని, నేను చెప్పేది మీరు వినాల్సిందేనని, 24 ఏళ్లుగా తాను న్యాయస్థానంలో ఉంటు న్నానని, కోర్టును ఎలా నడిపించాలో తనకు తెలుసని... చెప్పాల్సిన అవసరం లేదని చీఫ్ జస్టిస్ అసహనం వ్యక్తం చేశారు. హుడా వాదనల తర్వాత మీ వాదనలను వింటానని స్పష్టం చేశారు. సీజేఐ వ్యాఖ్యలపై మాథ్యూస్ స్పందిస్తూ... 1979 నుంచి తాను కోర్టును చూస్తున్నానని, ఇలా చేస్తే తాను వెళ్లిపోతానని చెబుతూ, అక్కడి నుంచి వెళ్లిపోయారు.
ఎన్టీఏ తరపున వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ... సీనియర్ న్యాయవాది తీరును ధిక్కార చర్యగా అభివర్ణించారు.
ఆ తర్వాత, మాథ్యూస్ తిరిగి హాలులోకి వచ్చి తనను క్షమించాలని, అయినప్పటికీ తాను ఎలాంటి తప్పు చేయలేదన్నారు. తన పట్ల అన్యాయంగా ప్రవర్తించారని వాపోయారు. కాసేపటికి ఆయనకు వాదనలు వినిపించడానికి సీజేఐ అవకాశమిచ్చారు. అయితే, వాదనల నుంచి తాను విరమించుకుంటున్నానని ఆయన ముగించారు.

## రాష్ట్రంలో గొడవలు రేపేందుకు జిల్లాకు రూ. 10 కోట్లు ఖర్చు పెట్టేందుకు ఓ పార్టీ ప్రయత్నిస్తోంది!:

- రాష్ట్రంలో పాలన సజావుగా సాగకుండా అడ్డుకునేందుకు ఓ పార్టీ ప్రయత్నిస్తోందన్న నాగబాబు
- గొడవలు రేకెత్తించేందుకు చేసే ఖర్చేదో పేదల సంక్షేమానికి ఉపయోగించాలని సూచన
- అలా చేస్తే వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా అయినా దక్కుతుందని సలహా
- ఆ కుట్రలకు ఎలా అడ్డుకట్ట వేయాలో తమకు తెలుసని హెచ్చరిక



**హైదరాబాద్ పెన్ పవర్:**ఏపీలోని టీడీపీ కూటమి పాలన సజావుగా సాగకుండా అడ్డుకునేందుకు ఓ పార్టీ ప్రయత్నిస్తోందని, అది ఏ పార్టీనో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని జనసేన పార్టీ సెక్రటరీ జనరల్ నాగబాబు ఆరోపించారు. రాష్ట్రంలో గొడవలు, అల్లర్లు, హింసాత్మక ఘటనల కోసం జిల్లాకు రూ. 10 కోట్ల చొప్పున రాబోయే రెండేళ్ల కాలానికి ఖర్చు పెట్టేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తున్నట్టు తమకు సమాచారం అందిందని పేర్కొన్నారు. జిల్లాకు రూ. 10 కోట్ల చొప్పున మొత్తం రూ. 130 కోట్లు, ఏడాదికి రూ. 1500 కోట్లు అల్లర్లకు ఖర్చు చేసే బదులు ఆ డబ్బును సామాన్యుల సంక్షేమానికి ఉపయోగించి చేసిన పాపాలు కడుక్కోవడానికి ఖర్చు చేసి ఉంటే కొంతలో కొంతైనా సానుభూతి వచ్చేదని, కానీ ఇలా అల్లర్ల ద్వారా మధ్యంతర పాలన వస్తుందన్న పనికిమాలిన ఆలోచనలు మానుకుంటే మంచిదని హితవు పలికారు. ఇలాంటి క్రూరమైన ఆలోచనలు తమదాకా రావని అనుకోవద్దన్నారు. ఇలాంటి వాటిని దీటుగా ఎదుర్కొంటామని తేల్చిచెప్పారు. హింసాత్మక చర్యలకు ఆ డబ్బును ఖర్చు చేసే బదులు దానిని పేదల కోసం ఖర్చు చేస్తే, వారి పురోగతి కోసం ఖర్చు పెడితే ఈసారి ప్రతిపక్ష హోదా అయినా దక్కుతుందని సలహా ఇచ్చారు. ఇది తానిచ్చే సలహా అని, దానిని పాటించాలని, లేకుండా మీ కుట్రలను ఎలా అరికట్టాలో కూటమి ప్రభుత్వానికి తెలుసునని నాగబాబు హెచ్చరికలు జారీ చేశారు.

## ఢిల్లీ దీక్షకు దూరంగా ఇద్దరు వైసీపీ ఎమ్మెల్సీలు.. మండలికి హాజరు

- టీడీపీ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేడు ఢిల్లీలో జగన్ దీక్ష
- నిన్న అసెంబ్లీని బాయ్‌కాట్ చేసి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఢిల్లీకి
- జగన్‌తో వెళ్లకుండా మండలికి హాజరైన తూమాటి మాధవరావు, వంకా రవీంద్ర



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు అదుపు తప్పాయని ఆరోపిస్తూ వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు ఢిల్లీలో దీక్ష చేపట్టనున్నారు. ఇందుకోసం ఆయన నిన్ననే ఢిల్లీ వెళ్లిపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నాయకులే టార్గెట్‌గా దాడులు, హత్యలు జరుగుతున్నాయని జగన్ ఆరోపిస్తున్నారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ స్వల్ప వ్యవధిలోనే 36 రాజకీయ హత్యలు జరిగాయని ఆరోపిస్తూ గవర్నర్‌కు కూడా ఫిర్యాదు చేశారు. తాజాగా నేడు ఇదే కారణంతో ఢిల్లీలోనూ నిరసనకు సిద్ధమయ్యారు. ప్రధాని, రాష్ట్రపతిని కలిసి ఫిర్యాదు కూడా చేయనున్నారు. నిన్న అసెంబ్లీని బాయ్‌కాట్ చేసిన జగన్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఢిల్లీ వెళ్లారు. అయితే, వీరిలో ఇద్దరు ఎమ్మెల్సీలు తూమాటి మాధవరావు, వంకా రవీంద్ర మాత్రం జగన్‌తో ఢిల్లీ వెళ్లకుండా నిన్న శాసనమండలికి హాజరు కావడం చర్చనీయాంశమైంది. వీరిని చూసిన ఇతర నేతలు చర్చించుకోవడం కనిపించింది. రాజకీయంగానూ ఇది చర్చకు దారితీసింది.

# ఇండియా కూటమిలోకి వైసీపీ...?... సజ్జల ఏమన్నారంటే...!

- ఏపీలో హింస చోటుచేసుకుంటోందంటూ ఢిల్లీలో వైసీపీ ధర్నా
- మద్దతు పలికిన పలు పార్టీలు
- ఇండియా కూటమిలోని పార్టీలన్నీ జగన్ కు మద్దతిస్తాయన్న ప్రియాంక చతుర్వేది
- ఓట్ల కోసం ఇతర పార్టీలతో కలవబోమన్న సజ్జల
- ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఇతర పార్టీల మద్దతు తీసుకుంటామని వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:**ఢిల్లీలో వైసీపీ చేపట్టిన ధర్నాకు కాంగ్రెస్ తప్ప ఇండియా కూటమిలోని పలు పార్టీలు మద్దతు పలికాయి. ఏపీలో జరుగుతున్న హింసను ఖండిస్తున్నామని, ఇండియా కూటమిలోని అన్ని పార్టీలు జగన్ వెంట నిలుస్తాయని శివసేన (ఉద్ధవ్ థాకరే గ్రూప్) ఎంపీ ప్రియాంక చతుర్వేది ప్రకటించారు. దాంతో, వైసీపీ ఇండియా కూటమిలో చేరనుందా? అనే ప్రచారం మొదలైంది. దీనిపై వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. వైసీపీ ఒక బలమైన పార్టీ అని, కేవలం ఎన్నికల్లో ఓట్ల కోసమే అన్నట్టుగా పొత్తు పెట్టుకోకూడదన్నది జగన్ సిద్ధాంతం అని వెల్లడించారు. గత పన్నెండేళ్లుగా ఆ సిద్ధాంతం ప్రకారమే పార్టీని నడిపిస్తున్నామని చెప్పారు. ఇప్పుడు కూడా అదే సిద్ధాంతానికి కట్టుబడి ఉన్నామని సజ్జల చెప్పారు.

“ఇవాళ్టి అంశం అన్ని పార్టీలకు సంబంధించినది. మా ఒక్క పార్టీకే సంబంధించింది కాదు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రూపంలో ఉండొచ్చు. ఇతర పార్టీకి ఇబ్బంది వచ్చినప్పుడు మా పార్టీ కూడా వాళ్లకు సపోర్ట్ చేస్తుంది. రాజకీయ హింసను తప్పకుండా ఖండిస్తాం. ఈ అంశం ప్రాతిపదిక మీదనే ఢిల్లీలో ధర్నాకు అందరినీ ఆహ్వానించాం. వాళ్లు కూడా ఆ కోణంలోనూ చూసి మాకు మద్దతు ఇచ్చేందుకు వచ్చారని అనుకుంటున్నాం. ఇలాంటి సంక్షోభాలు ఎప్పుడు వచ్చినా అందరం కలుస్తాం. ఇవాళ్టి ధర్నాకు రావాలని మేం బీజేపీ, కాంగ్రెస్ లను కూడా కలిశాం. ఖర్గే, నడ్డాలను కలిసి ఆహ్వానించడం జరిగింది. రాగలిగిన పార్టీలు వచ్చాయి. రాజకీయ దృష్టితో చూసినవాళ్లు రాలేదు. వాళ్ల పరిమితులు ఏమున్నాయో మాకు తెలియదు. ఈ అంశాన్ని చూసి, దీన్ని ఖండించాలి అనుకునేవారు వచ్చారు... అందుకు మాకు సంతోషం. భవిష్యత్తులో ఇలాంటివి సంభవించినప్పుడు అందరూ సంఘటితంగా ఉంటే వీటిని ఆపొచ్చు. ఎన్నికల అనంతరం ఈ విధంగా హింస చోటుచేసుకోవడం చరిత్రలో ఇంతకుముందెప్పుడూ జరగలేదు. కౌంటింగ్ తర్వాత టీడీపీ ప్రణాళిక ప్రకారం దాడులు చేసింది. పోలీస్ వ్యవస్థ నిర్వీర్యం అయింది. మా పార్టీ కార్యకర్తలపై, మా పార్టీ సానుభూతి పరులపై రాజకీయ దాడులు జరిగాయి. మాకు ఓటేసిన సామాన్య ప్రజలపై కూడా దాడులు చేసే పరిస్థితి వచ్చింది.

దాడులు తీవ్రరూపం దాల్చడంతో గవర్నర్ ను ఒకట్రెండు సార్లు కలిశాం. ఇది మంచి సంస్కృతి కాదని టీడీపీ వాళ్లకు కూడా విజ్ఞప్తి చేశాం. ఇటువంటి వాటికి బీజం వేస్తే, భవిష్యత్తులోనూ కొనసాగుతాయని ఆందోళన వ్యక్తం చేశాం. కానీ వాళ్లు (టీడీపీ) వినలేదు. ఒకసారి జాతీయ స్థాయిలో అందరికీ వివరించాలనే ఢిల్లీలో నిరసన చేపట్టాం.

పార్టీలు మనుగడ సాగించాలి, కార్యకర్తలు స్వేచ్ఛగా మాట్లాడగలగాలి... అందులోనూ మాకు 40 శాతం ఓట్లు వచ్చాయి. 2019లో మాకు 151 సీట్లు వచ్చినప్పుడు కూడా మేం ఈ విధంగా వ్యవహరించలేదు. చంద్రబాబు కుమారుడు రెడ్ బుక్ అనేది తీసుకురావడం, మీపై 12 కేసులకు తక్కువ ఉంటే నన్ను కలవొద్దు అని వాళ్ల కార్యకర్తలకు చెప్పడం... ఇలాంటవన్నీ కూడా ఇటీవలి ఘటనలకు ప్రేరణగా నిలిచాయని చెప్పొచ్చు.

అందుకే ఈ హింసను ఇతర పార్టీల దృష్టికి తీసుకెళ్లాలి, జాతీయ మీడియా దృష్టికి తీసుకెళ్లాలి, జాతీయ స్థాయికి తీసుకెళ్లగలిగితే కనీసం కంట్రోల్ అవుతుంది అనే ఉద్దేశంతో నిరసన నిర్వహించాం. రాష్ట్రపతి పాలన పెట్టాల్సినంత అరాచక పరిస్థితి ఏపీలో ఉంది అని చెప్పడానికి కూడా ఇక్కడికి వచ్చాం.

మా నిరసనకు మంచి స్పందన వచ్చింది. దాదాపు ఆరేడు పార్టీల వరకు మాకు మద్దతు పలికాయి. సమాజ్ వాదీ, శివసేన, అన్నాడీఎంకే, తృణమూల్ వంటి పార్టీలు వచ్చాయి. మీడియా కూడా దృష్టి సారించింది. మేం ఏదైతే ఆశించామో అది పూర్తిస్థాయిలో విజయవంతమైంది. దీన్నుంచి మేం ఆశించేది ఒక్కటే... రాష్ట్రంలో హింసకు అడ్డుకట్ట పడి, ప్రశాంత వాతావరణం నెలకొనాలి. ఇదొక చెడు సంప్రదాయం... రేపు మేం అధికారంలోకి వచ్చినా ఇలాంటివి జరిగే అవకాశం ఉంటుంది.. అప్పుడుం మేం వీటిని ఆపలేకపోవచ్చు. అందుకే ఈ హింసను ఇప్పుడే కట్టడి చేయడం అనేది అందరి బాధ్యత” అని సజ్జల స్పష్టం చేశారు.

# ముంబైలో అంతే : రైలు పట్టాలపై నడుచుకుంటూ ఆఫీసులకు జనం!



**హైదరాబాద్ పెన్ పవర్:**‘కశ్మీర్ ఫైల్స్’ సినిమా దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఓ వీడియో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ముంబైలో లోకల్ ట్రైన్ సర్వీసులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆయన పోస్ట్ చేసిన వీడియో నెట్టింట వైరల్ అయింది. ముంబైలోని సెంట్రల్ లైన్ మార్గంలో బుధవారం ఉదయం సాంకేతిక సమస్యల కారణంగా లోకల్ ట్రైన్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. దీంతో.. ప్రయాణికులు చేసేదేమీ లేక రైలు పట్టాలపై నడుచుకుంటూ తమ గమ్య స్థానాలకు వెళ్లారు. ముంబై లోకల్ ట్రైన్ ప్రయాణికులు రైలు పట్టాలపై నడుచుకుంటూ వెళ్లిన వీడియోను వివేక్ అగ్నిహోత్రి తన ‘ఎక్స్’ ఖాతాలో పోస్ట్ చేశారు. లోకల్ ట్రైన్ సేవలు నిలిచిపోవడంతో ముంబై వాసులు రైల్వే ట్రాక్స్ పై నడుచుకుంటూ వెళ్లి ఆఫీసులకు చేరుకున్నారని వీడియోపై కామెంట్ చేశారు. ఒక సింపుల్ క్వశ్చన్ అడుగుతున్నానని.. ఒక నాగరిక దేశంలో దేశ పౌరులు ఇంతటి ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కోవాల్సి ఉంటుందని ఊహించగలమా..? అని ‘కశ్మీర్ ఫైల్స్’ దర్శకుడు ప్రశ్నించాడు. ఈ పోస్టుపై ముంబైవాసులు వివేక్ అగ్నిహోత్రికి మద్దతు తెలిపారు. ముంబై సెంట్రల్ లైన్? లోకల్ ట్రైన్ సేవల్లో ఇటీవల తరచుగా అంతరాయం ఏర్పడటం, నిలిచిపోవడం తీవ్ర అసహనానికి కారణమవుతోందని ఆ పోస్ట్ కింద ముంబై లోకల్ ట్రైన్ ప్రయాణికులు కామెంట్ చేశారు. వివేక్ అగ్నిహోత్రి ఇప్పుడు మాత్రమే కాదు.. ముంబైలో వర్షాకాలంలో ముంబై వాసులు ఎదుర్కొన్న ఇక్కట్లపై ముంబై కార్పొరేషన్?ను తప్పుబడుతూ పోస్ట్ పెట్టారు. ముంబైలో పాత్ హోల్స్ గురించి ఆయన వ్యంగ్యాత్మకంగా పెట్టిన పోస్ట్ ఇటీవల వైరల్ అయింది.

ముంబై మహా నగరంలో ప్రజలు ఎక్కువగా లోకల్ ట్రైన్స్ లోనే ప్రయాణం చేస్తుంటారు. రోజుకు 70 లక్షల మంది ముంబై లోకల్ ట్రైన్స్ లో ప్రయాణిస్తుంటారు. 1,810 సబ్ అర్బన్ సర్వీసులు నాలుగు కారిడార్స్ లో నడుస్తున్నాయి. మెయిన్ లైన్, హార్బర్ లైన్, ట్రాన్స్–హార్బర్ లైన్, బేలాపూర్–అర్బన్ లైన్ మధ్య లోకల్ ట్రైన్స్ రాకపోకలు సాగిస్తుంటాయి.

## స్కూల్ బస్సుకు తప్పిన ప్రమాదం.. విద్యార్థులు క్షేమం




**హైదరాబాద్ పెన్ పవర్:**నిజామాబాద్ జిల్లాలో స్కూల్ బస్సుకు పెద్ద ప్రమాదం తప్పింది. నిజామాబాద్ శివారులో విద్యార్థులతో వెళ్తున్న స్కూల్ బస్సు బురదలో చిక్కుకొని ఓ వైపు ఒరిగి నిలబడింది. ప్రమాద సమయంలో బస్సులో 30 మంది పిల్లలున్నారు. బస్సు గనక బోల్తా పడి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదంటున్నారు స్థానికులు. బుధవారం జూలై24, 2024న నిజామాబాద్ పట్టణ శివారులో ఈ ప్రమాదం జరిగింది. సాయంత్రం పట్టణ శివారులోని నవ్యభారతి గ్లోబల్ మల్టీ ఇంటర్నేషన్ స్కూల్ కు చెందిన బస్సు విద్యార్థులను ఇండ్లకు చేర్చేందుకు వెళ్తుండగా గంగస్థాన్ 2 వద్ద అదుపుతప్పి బురదలో చిక్కుకొని ఓ పక్క ఒరిగింది. అనుభవం లేని డ్రైవర్లతో బస్సును నడిపిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇల్లందు యూనియన్ బ్యాంకు ఎదుట గిరిజన రైతుల ఆందోళన

**హైదరాబాద్ పెన్ పవర్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో యూనియన్ బ్యాంక్ ఎదుట గిరిజన రైతులు ఆందోళనకు దిగారు. పంట రుణాలు అందించడంలో బ్యాంకు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హక్కు పత్రాలు ఉన్న పోడు రైతులకు వెంటనే పంట రుణాలను మంజూరు చేయాలని డిమాడ్ చేశారు. లేనియెడల ఆందోళన తీవ్రతరం చేస్తామని గిరిజన సంఘాల నేతలు హెచ్చరించారు. ఇల్లందులో యూనియన్ బ్యాంక్ ఎదుట తమకు పంట రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం జూలై 24,2024న గిరిజన రైతులు ఆందోళనకు దిగారు. 2023 జూన్ లో ప్రభుత్వం అటవీ హక్కుల చట్టం ప్రకారం




పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు హక్కు పత్రాలను అందజేసింది. హ క్కుపత్రాలతో పంట రుణాలు ఇవ్వడానికి యూనియన్ బ్యాంక్ నిరాకరించింది. యూనియన్ బ్యాంకు ఇల్లందు మండలంలోని కొమరారం, పోలారం, రొంపేడు, మర్రి గూడెం తో పాటు ఖమ్మం జిల్లా కారేపల్లి మండలాన్ని కూడా దత్తత గ్రామాలుగా ప్రకటించుకుంది. ఈ దత్తత గ్రామాలలో 900 మంది రైతులు హక్కు పత్రాలు కలిగి పంట రుణాలను పొందలేకపోతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గత సంవత్సరం ఆందోళన చేసిన ఫలితంగా బ్యాంక్ అధికారులు లోన్ ఇస్తామని కాలయాపన చేస్తూ నేటి వరకు రైతులకు పంట రుణాలు ఇవ్వలేదని రైతులు ఆవేదన చెందారు. లోన్ ఇస్తామని చెప్పి హక్కు పత్రాలను తీసుకొని యూనియన్ బ్యాంక్ మేనేజరు తీసుకున్నారు. అయినా రైతులకు మాత్రం ఇప్పటివరకు లోన్లు ఇవ్వలేదని అన్నారు. రుణాల కోసం బ్యాంకు చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయిందన్నారు. దీంతో బుధవారం గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. ఇప్పటికైనా ప్రభుత్వం పోడు భూములకు హ క్కుపత్రాలు కలిగిన రైతులందరికీ పంట రుణాలు మంజూరు చేయాలని లేని యెడల ఆందోళన ఉధృతం చేస్తామని గిరిజన సంఘ నేతలు హెచ్చరించారు.

# బడ్జెట్ చూశారుగా.. ఈ టైంలో ఇళ్లు, భూములు కొనొచ్చా..?


**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా కొన్ని కీలక నిర్ణయాలను అమలు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. కేంద్రం అమలు చేయబోతున్న కీలక నిర్ణయాల్లో లాంగ్-టర్మ్ కేపిటల్ గెయిన్స్ ట్యాక్స్?లో ( %ుౌజ+%) చేసిన మార్పు కీలకమైంది. లాంగ్-టర్మ్ కేపిటల్ గెయిన్స్ ట్యాక్స్?ను 20 శాతం నుంచి 12.5 శాతానికి కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. ఇండెక్సేషన్ బెన్?ఫిట్?ను తొలగించింది. ఈ రెండు నిర్ణయాలు రియల్ ఎస్టేట్?పై ఎలాంటి ప్రభావాన్ని చూపనున్నాయి..? కేంద్ర బడ్జెట్?లో తీసుకున్న నిర్ణయాల వల్ల హైదరాబాద్?లో రియల్ ఎస్టేట్ పుంజుకోనుందా..? మందగించనుందా..? బడ్జెట్ ప్రభావం రియల్ ఎస్టేట్?పై ఏ మేరకు ఉంది..? ఈ సమయంలో ప్రాపర్టీ కొనాలన్న ఆలోచన సరైందేనా..? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలను వివరించే సమగ్ర కథనం..హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారం మందగించిందనే చెప్పక తప్పదు. ఏప్రిల్-జూన్ మధ్య కాలంలో.. అంటే 2024 తొలి త్రైమాసికంలో కేవలం ఒకే ఒక్క బిగ్గెస్ట్ ల్యాండ్ డీల్ జరిగింది. 48 ఎకరాల భూ కొనుగోలు జరిగింది. బెంగళూరు నగరంలో 2024 తొలి త్రైమాసికంలో 9 ల్యాండ్ డీల్స్ జరగ్గా.. హైదరాబాద్?లో కేవలం ఒక్కటంటే ఒక్క ల్యాండ్ డీలే జరిగిందంటే భాగ్యనగరంలో రియల్ ఎస్టేట్ ప్రస్తుతం ఎంత మందగమన స్థితిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా 2024 తొలి త్రైమాసికంలో 25 ల్యాండ్ డీల్స్ జరిగాయి.



324.97 ఎకరాల భూ కొనుగోళ్లు జరిగాయి. బెంగళూరు నగరంలోనే అత్యధికంగా 114.13 ఎకరాల ల్యాండ్ డీల్స్ జరిగాయి. 2024 సంవత్సరంలోని తొలి ఆరు నెలలు హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం కుదుపులను చూడాల్సి వచ్చింది. దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికలు, ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు.. ఇలా రకరకాల కారణాలు తెలంగాణలో.. మరీ ముఖ్యంగా హైదరాబాద్?లో రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ప్రభావం చూపాయి. అయితే.. కేంద్ర బడ్జెట్ తర్వాత హైదరాబాద్ నగరంలో రియల్టీ వ్యాపారం వేగం పుంజుకునే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కేంద్ర బడ్జెట్?పై కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ (%జ=జుణాూ×%) హైదరాబాద్ హర్షం వ్యక్తం చేసింది. బడ్జెట్?లో కేంద్రం తీసుకున్న నిర్ణయాలు రియల్ ఎస్టేట్ రంగానికి మేలు చేసే విధంగా ఉన్నాయని అభిప్రాయపడింది. అర్బన్ లో నివసిస్తుండే పేద, మధ్య తరగతి ప్రజలకు పీఎం ఆవాస్ యోజన 2.0 కింద కోటి ఇళ్ల నిర్మాణానికి కేంద్రం సంకల్పించిందని.. ఈ నిర్ణయం వల్ల 10 లక్షల కోట్ల పెట్టుబడిని రియల్ ఎస్టే రంగం చూడబోతోందని %జ=జుణాూ×% హైదరాబాద్ ప్రెసిడెంట్ వి.రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఇన్?ఫ్రాస్ట్రక్చర్, అర్బన్ ప్లానింగ్, ల్యాండ్ రికార్డ్స్ డిజిటలైజేషన్ నిర్ణయాలతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ జోరందుకోనుందని ఆయన చెప్పారు. బడ్జెట్ లో భాగంగా కేంద్రం ప్రకటించిన.. హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ నిర్ణయం కూడా హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పురోగతికి కారణం కానుందని రియల్టర్లు ఆశిస్తున్నారు. హైదరాబాద్ నగరంలో 2001కి ముందు జరిగిన ల్యాండ్ డీల్ ప్రాపర్టీస్?కు సంబంధించి ఇండెక్సేషన్ బెన్?ఫిట్స్ ప్రిజర్వ్ చేసినట్లు %జ=జుణాూ× ఎఎవతీఝఝఎ% జనరల్ సెక్రటరీ బి.జగన్నాథ రావు తెలిపారు. కేపిటల్ గెయిన్స్ ట్యాక్స్ లెక్కగట్టేటప్పుడు వీటిపై వ్యాల్యుయేషన్ ఎడ్జస్ట్?మెంట్స్ చేసుకునే అవకాశం ఉందని చెప్పారు.కేంద్ర బడ్జెట్?పై %జ=జుణాూ× ఎఎవతీఝఝఎ% స్పందన ఇలా ఉండగా దేశవ్యాప్తంగా ఉన్న రియల్టీ రంగం నుంచి మిశ్రమ స్పందన వ్యక్తం అవుతోంది. కొందరు రియల్టర్లు కేంద్ర బడ్జెట్?ను స్వాగతించగా, మరికొందరు మాత్రం పెదవి విరిచారు. ఇండెక్సేషన్ బెన్?ఫిట్స్ తొలగించడం వల్ల భూ కొనుగోళ్లు తగ్గిపోయే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు బెంబేలెత్తిపోతున్నారు. ఇండెక్సేషన్ ఉంటే.. అమ్మకందారులు లాభాలపై తక్కువ పన్ను చెల్లించి ఎక్కువ లాభాన్ని ఆర్జించే అవకాశం ఉండేదని గుర్తుచేస్తున్నారు. లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్?పై (%ుౌజ+%) (2 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం పాటు ఉన్న ఆస్తిని విక్రయించడం ద్వారా వచ్చిన లాభంపై విధించే పన్ను) ఇండెక్సేషన్ వర్తించేదని.. దీని వల్ల పెట్టుబడిదారులు అధిక లాభాలు ఆశించి రియల్ ఎస్టేట్?లో దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టేవారని చెప్పుకొచ్చారు. ఇండెక్సేషన్ అనేది రియల్ ఎస్టేట్?లో పెట్టుబడులు ఆకర్షించడానికి ఎంతగానో ఉపయోగపడేదని చెప్పారు. ఇండెక్సేషన్?ను కేంద్రం రద్దు చేయడం వల్ల ద్రవ్యోల్బణానికి తగినట్టుగా వ్యాల్యుయేషన్ సర్దుబాటుకు వీలు లేకుండా పోయిందని, పెట్టుబడిదారులు తమ లాభాలను పన్ను రూపంలో కోల్పోక తప్పదని రియల్ ఎస్టేట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# పాక్ యువకుడితో పెళ్లి కోసం ఈ యువతి ఎంతపని చేసిందో చూడండి..

**హైదరాబాద్ పెన్ పవర్:** మహారాష్ట్రలోని థానేకు చెందిన 23 ఏళ్ల యువతి ఫేక్ పాస్ పోర్ట్, వీసాతో పాకిస్థాన్?కు వెళ్లొచ్చి చిక్కుల్లో ఇరుక్కుంది. ఆన్?లైన్?లో పరిచయమైన పాక్ యువకుడిని పెళ్లాడటం కోసం ఆమె దాయాది దేశం వెళ్లొచ్చిందని తెలిసి పోలీసులు కంగుతిన్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే.. నగ్మా నూర్ మక్సూద్ అలీ అలియాస్ సనమ్ ఖాన్ అనే థానేకు చెందిన యువతి ఆధార్ కార్డ్, పాన్?కార్డ్?లో తన పేరు మార్చుకుంది. థానేలోని లోకమాన్య నగర్?లో అతి తెలివికి పోయి ఈ ఫేక్ డాక్యుమెంట్స్ సంపాదించింది. ఫోర్జరీ చేసిన ఆ డాక్యుమెంట్స్?ను పాస్?పోర్ట్ అప్లికేషన్?తో కలిపి అప్లై చేసింది. మొత్తానికి పాస్?పోర్ట్?ను సంపాదించింది. మే 2023లో పాకిస్థాన్?కు వెళ్లింది. 2024,



జులై 17న ఇండియాకు తిరిగొచ్చింది. 2021లో ఈ నగ్మాకు పాకిస్థాన్?కు చెందిన బాబర్ బషీర్ అహ్మద్?తో ఫేస్ బుక్ ద్వారా పరిచయం ఏర్పడింది. ఇద్దరూ కొన్నాళ్లకు ప్రేమలో పడ్డారు. ఒకరి నంబర్లు మరొకరు తీసుకున్నారు. పాకిస్తానీ వీసా కోసం తొలుత అప్లై చేయగా రిజెక్ట్ అయింది. ఫిబ్రవరి 2024లో బాబర్?ను ఆన్?లైన్?లో పెళ్లాడి వీసా కోసం ప్రయత్నించింది. పాకిస్తాన్ నుంచి జులై 17న ఇండియాకు వచ్చింది. థానేలో ఉండే ఈ యువతి తల్లి కూతురి గురించి చెబుతూ.. 2015లో తన కూతురు భర్తతో విడిపోయిందని.. తన పేరుతో పాటు పిల్లల పేరు కూడా మార్చేసిందని తెలిపింది. థానే పోలీసులు నగ్మాను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# ఆర్టీసీ అంశంపై అసెంబ్లీలో హరీశ్ రావు వర్సెస్ పొన్నం ప్రభాకర్

**ఆర్టీసీ కార్మికులను పీఆర్సీ పరిధిలోకి ఎప్పుడు తెస్తారో చెప్పాలన్న హరీశ్ రావు**

**కార్మికుల యూనియన్ ఎప్పుడు పునరుద్ధరిస్తారని ప్రశ్న**

**యూనియన్లను రద్దు చేసి ఇప్పుడు పునరుద్ధరణ గురించి అడగడం విడ్డూరమన్న మంత్రి**

**50 రోజులు కార్మికులు ధర్నా చేసినా బీఆర్ఎస్ ఆనాడు పట్టించుకోలేదని ఆరోపణ**



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ అసెంబ్లీలో ఆర్టీసీ కార్మికుల అంశంపై మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. ఆర్టీసీ కార్మికులను పీఆర్సీ పరిధిలోకి తెస్తామని చెప్పారని, దీనిని అమలు చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఆర్టీసీ విలీనంపై ఎప్పటిలోగా అపాయింటుమెంట్ డేట్ ప్రకటిస్తారో చెప్పాలన్నారు. అలాగే కార్మికుల యూనియన్ పునరుద్ధరణ ఎప్పుడు చేస్తారో స్పష్టం చేయాలన్నారు. ఆర్టీసీకి నిధులు ఇవ్వడం లేదని ఆరోపించారు. ఆర్టీసీ అంశాన్ని బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. యూనియన్లను రద్దు చేసి, ఇప్పుడు పునరుద్ధరణ గురించి మాట్లాడటం విడ్డూరమన్నారు. ఆర్టీసీ కార్మికులు 50 రోజులు సమ్మె చేసినా గతంలో పట్టించుకోలేదని ఆరోపించారు. ఆర్టీసీ సొమ్మును కూడా ప్రభుత్వం వాడుకుందన్నారు. కానీ తాము మాత్రం ఆర్టీసీకి రూ.300 కోట్లు ఇస్తున్నామని తెలిపారు. కొత్త బస్సులను కూడా కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. ఆర్టీసీలో 3,035 మంది ఉద్యోగులను నియమిస్తున్నామన్నారు. పని భారం పెరిగినా ఆర్టీసీ కార్మికులు బాగా పని చేస్తున్నారని కితాబునిచ్చారు.

# ఎల్లంపల్లి ప్రాజెక్టు భారీగా వరద నీరు



**హైదరాబాద్ పెన్ పవర్:** మంచిర్యాల జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కు ఎగువనుంచి వరద పెరిగింది. హాజీపూర్ మండలం ఎల్లంపల్లి వద్ద ఉన్న ప్రాజెక్టుకు 8వేల 600 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీరు 12.797 టీఎంసీలుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 148 మీటర్లు కాగా.. ప్రస్తుత నీటి మట్టం 145.07 మీటర్లకు చేరుకుంది. ప్రాజెక్టు నుంచి 331 క్యూసెక్కులు నీటిని దిగువకు వదులుతున్నారు.

# మీ ఏరియాలో కుక్కలున్నాయా?..అయితే ఈ నంబర్‌కు కాల్ చేయండి:




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో ప్రజలపై వీధి కుక్కల దాడులు పెరుగుతుండటంతో GHMC అధికారులు అప్రమత్తమయ్యారు. వీధి కుక్కల నియంత్రణపై దృష్టి సారించారు. వీధుల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉంటే టోల్ ఫ్రీ నంబర్లు 040-21111111, 040-23225397కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని %GHMC% ట్వీట్ చేసింది. డాగ్ క్యాచింగ్ టీంలు నేరుగా వచ్చి వీధి కుక్కలను సంరక్షణ కేంద్రాలకు తరలించి స్టెరిలైజేషన్ చేస్తాయని పేర్కొంది. ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా వీధికుక్కల దాడిలో అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. కొందరు చనిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం వీధి కుక్కల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ముఖ్యంగా హైదరాబాద్ మహానగరంలో వీదికుక్కల బెడదను నివారించేందుకు GHMC ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించింది. అప్రమత్తమైన జీహెచ్ ఎంసీ వీధి కుక్కల స్టెరిలైజేషన్, కుక్కల సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసింది. మీ ఏరియాలో కుక్కలున్నాయా.. అయింతే ఈ టోల్ ఫ్రీ నంబర్